vsp10:vsp10.qxd 12-04-2026 23:34 Page 1






## వెంకన్న స్వామిని దర్శించుకున్న ప్రగడ, పప్పల





ఎలమంచిలి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త: మండలంలోని ములకలాపల్లి గ్రామంలో గల మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ అధినేత రామేశ్వరరావు ఆధ్వర్యంలో సిమెంట్ కర్మాగారం ఆవరణలో గల కాలనీలో గత రెండు రోజుల నుంచి జరుగుతున్న శ్రీ శ్రీ వ్యూహ లక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వా మి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం మాజీ పార్లమెంట్ సభ్యులు సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిఎసిఎస్ అధ్యక్షులు కొలుకులూరి విజయరామ రాజు, మండల పార్టీ అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు రాజు, మాజీ వైస్ ఎంపీపీ గొన్నబత్తుల శేషు, గంజి శ్రీనివాసరావు, కంబాల శ్రీనివాసరావు, వుటకూటి సత్తిబాబు, బొద్ధపు శ్రీనివాసరావు, కాళ్ల రమణమూర్తి, రాజాన వెంకు నాయుడు, ప్రగడ నాని పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో కౌన్సెలర్ భర్త మృతి



ఎలమంచిలి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త: పట్టణంలోని ఏ ఎస్ ఆర్ కాలనీ మాజీ కౌన్సిలర్ భర్త మృతి పట్టణంలో సంచలనం కలిగించింది. పట్టణ ఎస్ఐ సావిత్రి తెలిపిన వివరాలు ప్రకారం రాయి భార్గవి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం రాయి వెంకట సతీష్ (42) ఆదివారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో మామిడి అపార్ట్మెంట్స్ ఫ్లాట్ సతీష్ ఆరోగ్యం విషమంగా ఉందని సమాచారం వచ్చిందని వెంటనే ఫిర్యాదుదారు కుటుంబ సభ్యులు అక్కడే చేరుకుని చూడగా రాయి సతీష్ హాలులో నేలపై అపస్మారక స్థితిలో పడి ఉన్నారని ప్రాథమిక విచారణలో మరణించిన వ్యక్తి ఆ ప్రదేశానికి తరచూ వెళ్తుండే వారిని తెలిసింది. ఫిర్యాదుదారును ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెట్టని ఎస్ఐ సావిత్రి తెలిపారు. మృతుడు రాయి సతీష్ (42) మాజీ కౌన్సిలర్ రాయి భార్గవి భర్త అవడంతో పట్టణంలో సంచలనముగా మారింది.

## జనసేన సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో రమేష్‌నాయుడు





ఎలమంచిలి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త: జనసేన పార్టీ అధినాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జనసేన పార్టీ ఉద్యమి సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఎలమంచిలి మున్సిపాలిటీలో చేపట్టారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మున్సిపాలిటీకి చెందిన జనసేన నాయకులు వూటకూటి రమేష్ నాయుడు 700 పైగా సభ్యత్వాలు నమోదు చేసి మొదటి స్థానంలో ఉండగా, రెండవ స్థానంలో కొట్టారు శ్రీనివాసరావు 600 పైగా సభ్యత్వాలు నమోదు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ , సుందరపు వెంకట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించామని వూటకోటి రమేష్ నాయుడు కొటారు శ్రీనివాసరావు తెలిపారు.

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



ఎలమంచిలి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త: మండలంలోని ములకలాపల్లి గ్రామంలో గల మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) ఆవరణలో శ్రీనగర్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ వ్యూహ లక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న శ్రీ భూ సమేత శ్రీ శ్రీనివాస స్వామి వారి 14వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి పరివేక్షణలో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మై హోమ్ గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావు, కుమారి దంపతులు వైస్ చైర్మన్ జూపల్లి వినోద్ బాబు , మేనేజింగ్ డైరెక్టర్ జూపల్లి రంజిత్ పాల్గొన్నారు. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం కళ్యాణ మహోత్సవం అనంతరం మధ్యాహ్నం స్వామి వారి అన్న సమారాధన కార్యక్రమాన్ని భారీ స్థాయిలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పాండ్ డైరెక్టర్ ఆపరేషన్, యూనిట్ హెడ్ బి రామస్వామి, గ్రామ సర్పంచులు, గ్రామ లీడర్లు, కాలనీవాసులు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో అక్షర..ఖేల్ కూడ్



ఎలమంచిలి ,ఏప్రిల్ 12, ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చుట్టుపక్కల ఐదు గ్రామాలకు సంబంధించిన పిల్లలందరికీ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికి ఆదివారం ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వర అధ్యక్షతన అక్షర.. ఖేల్ కూడ్ పేరుతో ఐదు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయసు విద్యార్థులు అందరినీ ప్రభుత్వ పాఠశాలకు ఆకర్షించే విధముగా ఆదివారం ఉదయం 7:30 నుండి పాఠశాల ఆవరణలో విద్యార్థులందరికీ ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి మెడల్స్ బహుకరించారు. ఈ క్రీడా పాల్గొన్న పిల్లలందరికీ అల్పాహారం అందించి మజ్జిగను పంపిణీ చేశారు. పెద్దపల్లి గ్రామంలో మొట్టమొదటిసారిగా జరిగిన ఈ ఆటల పోటీలకు అనేక ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 200 మంది పైగా విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్న వారంతా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలు విద్యా విధానము ఆటల పాటలు తదితర అంశాలు అన్నిటిని గురించి తెలుసుకుని పాఠశాలలో చేరడానికి అవకాశం కోసం ఎంతో ఆసక్తి కనబరిచారు. ఒక వినూత్న ఆలోచనతో ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు జి ఎస్ చక్రవర్తి ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై సత్యారావు ,వేలంగి రాణి, అరుణ పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న భక్తులు





అనకాపల్లి ఏప్రిల్ 12, (ప్రభాత వార్త) ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం రాష్ట్ర పండగ గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెం లోవెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో మాజీమంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న కొత్త అమావాస్య, రాష్ట్ర జాతర మహోత్సవాల్లో భాగంగా నాలుగవ ఆదివారం అధిక సంఖ్యలు భక్తులు తరలివచ్చి అమ్మవారి కి మొక్కలు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాలన్నీ జనసంద్రంగా మారింది. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్ లో భక్తులకు త్రాగునీరు , పిల్లలకు పాలు, పంపిణీ చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేష్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక భక్తులకు అన్నప్రసాద వితరణ



అనకాపల్లిరూరల్,ఏప్రిల్12 (ప్రభాతవార్త): విశాఖ ఫైనాన్స్ అసోసియేషన్ అనకాపల్లి ఆధ్వర్యంలో విశాఖపట్నం ఫైనాన్స్ బిల్డింగ్ వద్ద ఆదివారం శ్రీ నూకాంబిక అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు భారీ అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బిఎస్ఎంకే జోగి నాయుడు, చైర్మన్ కర్రి సన్యాసనాయుడు, అధ్యక్షులు ఎస్ ఎస్ టి కోటేశ్వరరావు, కార్యదర్శి ఆళ్ల జగన్, కోశాధికారి కొణతాల సన్యాసినాయుడు, గౌరవ సభ్యులు పిఎస్ అప్పారావు, కాంద్రేగుల కాంద్రేగుల రవణ అప్పారావు, బుద్ధ గోపాల్ కృష్ణ, కమిటీ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

## ఎస్. రాయవరం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరణ



(ఎస్ రాయవరం ఏప్రిల్ 11 ప్రభాతవార్త ) : మండలం స్థానిక ఎస్ఐ రమేష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఎస్ ఐ ఏ.విభీషణ్ రావు ను అనకాపల్లి టౌన్ కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఆ స్థానంలో కోటవురట్ల ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ ను ఎస్. రాయవరం ఎస్ఐగా నియమించారు .దీంతో ఆదివారం బాధ్యతలు స్వీకరించి సిబ్బందిని పరిచయం చేసుకున్నారు. అడ్డురోడ్డులో నక్కపల్లి రూరల్ సర్కిల్ సిఐ ఎల్ .రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో గలపలు సమస్యలు కేసులు తదితర విషయంల పై చర్చించారు.

## డ్వాక్రా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

కసింకోట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త; నరసింగబిల్లిలో ఆదివారం డ్వాక్రా అద్వర్యం చలివేంద్రం ప్రారంభించారు. ముందుగా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మజ్జి నిరంజన్ కుమార్ మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మజ్జి శ్రీకర్ చలివేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మండల ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల నూకు నాయుడు గ్రామ పార్టీ అధ్యక్షులు మజ్జి ప్రసాద్ బూత్ ఇంచార్జ్ కొటారి సంతోష్ మజ్జి హరీష్ మజ్జి హరి ఇది శంకర్ పోతిన అప్పలస్వామి నాయుడు, డ్వాక్రా మహిళలు నాయకులు పాల్గొన్నారు.

## దేశం కోసం దృఢసంకల్పంతో కృషిచేయాలి




అనకాపల్లి ఏప్రిల్ 12 :(ప్రభాత వార్త): ప్రతి వ్యక్తి తన గ్రామంలో దేశం కోసం దృఢ సంకల్పంతో కృషి చేయాలని ఆర్ఎస్ఎస్ అఖిలభారతీయ కార్యకారిణి సభ్యులు భాగయ్య పిలుపునిచ్చారు. శనివారం రాత్రి స్థానిక న్యూ కాలనీ రోటరీ కళ్యాణ మండపంలో సంగ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పలువురు ప్రముఖులతో నిర్వహించిన వైభవ భారతం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మార్గ నిర్దేశం చేశారు. దేశం కోసం సేవ చేయడం అనేది సమాజానికి మనం చేసే ఉపకారం కాదన్నారు. అది ప్రతి భారతీయుడు బాధ్యత అని తెలిపారు. సర్వ ప్రపంచాన్ని ప్రేమించగలిగే గొప్ప గుణం హిందుత్వానికి ఉందని, హిందూ అంటే భరతమాత బిడ్డ అని ఆయన వివరించారు. ప్రేమ, కరుణ, త్యాగం, ధర్మం, సత్యం వంటి లక్షణాలతో స్వార్థం వీడి జీవించడమే అసలైన హిందూ జీవన విధానం అని పేర్కొన్నారు. హిందువుల అందర్నీ ఐక్యం చేసి దేశ వైభవంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో వందేళ్ళ క్రితం డాక్టర్ కేశవరావు బలిరామ్ ఆర్ఎస్ఎస్ ను స్థాపించారని గుర్తు చేశారు. సమాజం బాగుంటేనే మనం బాగుంటామని ఏ పని చేసిన అహంకారంతో కాకుండా ఆప్యాయతతో దేశభక్తితో చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉమ్మడి జిల్లాలో ఉన్న వివిధ వర్గాల చెందిన 300 మంది ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందుత్వం, సనాతన ధర్మం, మతమార్పులు, రిజర్వేషన్లు, సామాజిక చైతన్యం, దేవాలయాల పరిరక్షణ వంటి అంశాలపై అడిగిన ప్రశ్నలకు బాగయ్య వివరాత్మకమైన సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖ విభాగ్ సంచాలకులు పేర్ని రామకృష్ణ, అనకాపల్లి జిల్లా సంచాలకులు రాపేటి సత్యనారాయణ, జిల్లా కార్యవాహ జిపిఎస్ నాయుడు స్వయం సేవకులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజ్యాధికారమే ధ్యేయం : బోడే



కసింకోట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త; బీసీల రాజ్యాధికారమే ధ్యేయంగా భారత చైతన్య యువజన పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ మంగళగిరిలో బీసీవై పార్టీ కార్యాలయం వద్ద తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్షకు అనకాపల్లి జిల్లా నుండి బీసీ నాయకులు అనకాపల్లి జిల్లా బీసీవై పార్టీ మహిళా అధ్యక్షురాలు ఏదుర ఆదిలక్ష్మి, రాష్ట్ర బీసీ సంఘం నాయకుడు ఈపు భూలకనాయుడు, ఇసరపు శేఖర్ యాదవ్, వాయబోయిన శేఖర్ తదితరులు సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. అనంతరం బోడె రామచంద్ర యాదవ్ ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

## కోటవురట్ల ఎస్ఐగా విజయ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



(నక్కపల్లి, ప్రభాతవార్త )పాయకరావుపేట నియోజకవర్గం కోటవురట్ల సబ్ ఇన్స్పెక్టర్ గా ఏ విజయ్ కుమార్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు కోటవురట్ల ఎస్సైగా పనిచేసిన రమేష్ ఎస్ .రాయవరం పిఎస్ కు బదిలీపై వెళ్లారు . విజయనగరంలో పనిచేస్తున్న విజయ్ కుమార్ ను ఇక్కడ నియమించారు. ఈ మేరకు విజయ్ కుమార్ బాధ్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం జిల్లా అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు.

## సీపీఎం నాయకుల పరామర్శ



(నక్కపల్లి రూరల్ ,ప్రభాత వార్త): మండలంలోని ఎన్.నరసాపురం గ్రామానికి చెందిన దార్ల లోవరాజు కుటుంబాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, నక్కపల్లి మండల కార్యదర్శి ఎం. రాజేష్ ఆధ్వర్యంలో సీపీఎం బృందం ఆదివారం పరామర్శించారు. ఇటీవల కూలి పనిచేస్తుండగా ప్రమాదానికి గురైన సంఘటన తెలిసినదే.! ఈ సందర్భంగా లోవరాజు కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి జీవన పరిస్థితులను తెలుసుకొని, ఎదుర్కొంటున్న ఇబ్బందులను సిపిఎం నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పార్టీ తరఫున కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో సీపీఎం గొర్ల రమణ, మనబాల శ్రీను ,కొల్లి బుజ్జి ,వియ్యపు నాగేషు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ మండల అధ్యక్షుడు గోవింద్‌కు సత్కారం



(నక్కపల్లి రూరల్ ,ప్రభాతవార్త ): నక్కపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన గొర్ల గోవిందును మండలంలోని జానకయ్య పేట గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదివారం



మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ కార్యదర్శి, దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ వీసం రామకృష్ణ నాయకత్వంలో నక్కపల్లి మండలం లో యాదవులకు కమిటీల్లో సముచిత స్థానం దక్కడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. గోవిందుని సత్కరించిన వారిలో విద్యార్థి విభాగం పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ ఎలమంచిలి చందు, కురం దాసు ఆనందరావు, శ్రీను, దేవర రామకృష్ణ, మామిడి తాతాజీ ,బాబ్జి ,తాతాజీ ,కృష్ణ ,పంపన బోయిన నూకరాజు, గింజల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపీడీవో



(ఎస్ రాయవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త ) : మండలంలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివారం పారిశుధ్య పనులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ పనులను డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ..కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అమలు జరుగుతున్న రెసిడెన్షియల్ బేస్డ్ విధానంలో కొనసాగుతున్న విద్యా సంస్థలలో జిల్లా పంచాయతీ అధికారి వారి ఆదేశాల మేరకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నూకాంబికను దర్శించుకున్న ఎస్ఐ రమేష్



(ఎస్. రాయవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త ) : ఎస్ రాయవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నూకాంబిక అమ్మవారిని ఆదివారం ఎస్ రాయవరం సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రమేష్ అమ్మ వారిని దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ దుబాసి రమేష్,తెలుగుదేశం పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎస్ఐ రమేష్‌ను సన్మానించారు. కార్యక్రమంలో గొంతిన నర్సింగరావు పోతు అర్జున్ రావు, అంకాబత్తుల రమణ , దుబాసి రాము , ఎస్ రాయవరం ఐటీడీపి ఇంచార్జ్ పరసవేది సాయి తదితరులు పాల్గొన్నారు.

## బ్రాండిక్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం సక్సెస్



( అచ్చుతాపురం ఏప్రిల్ 12 ప్రభాతవార్త ) : అచ్యుతాపురం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసి ) ఆధ్వర్యంలో నిర్వహించిన 149వ ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఈ శిబిరం ద్వారా వందలాది మంది లబ్ధి పొందారు.శిబిరంలో మొత్తం 578 మందికి శంకర్ ఐ ఫౌండేషన్ ఆసుపత్రి వైద్య నిపుణులు కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం 426 మందికి అవసరమైన కంటి అద్దాలను అక్కడికక్కడే తయారు చేసి పంపిణీ చేశారు. అలాగే 144 మందికి కంటి సంరక్షణ కోసం అవసరమైన మందులను అందించారు.శిబిరంలో గుర్తించిన 50 మంది రోగులను కేటరాక్ట్‌తో పాటు ఇతర శస్త్రచికిత్సల కోసం విశాఖపట్నంలోని శంకర్ ఐ ఫౌండేషన్ ఆసుపత్రికి ప్రత్యేక బస్సుల్లో తరలించి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. చిన్నారులతో పాటు శిబిరానికి హాజరైన అందరికీ కంటి సమస్యలు, నివారణ చర్యలపై నిపుణులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ భారతీయ భాగస్వామి దొరస్వామి, సిబ్బంది, శంకర్ ఐ ఫౌండేషన్ వైద్య బృందం పాల్గొన్నారు. శిబిరానికి వచ్చిన వారందరికీ మజ్జిగ, ఫలహారాలు, భోజన సదుపాయాలు కల్పించారు.గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు బ్రాండిక్స్ సంస్థ, శంకర్ ఐ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని స్థానికులు ప్రశంసించారు

## దివ్య ఆశీస్సులతో సేవా స్ఫూర్తి




( అచ్చుతాపురం ఏప్రిల్ 12 ప్రభాతవార్త): అచ్చుతాపురం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో శ్రీ సత్య సాయి సేవా సంస్థలు అనకాపల్లి జిల్లా జోన్1 ఆధ్వర్యంలో చలివేంద్రం (ఐఓబీ బ్యాంక్ అచ్యుతాపురం ఎదురుగా) ప్రారంభమైంది. మండల వికలాంగుల పాఠశాల అధినేత కే.ఎస్.ఎన్ రాజు పట్నాయక్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సేవా కార్యక్రమాన్ని ఘనంగా ఆరంభించారు.వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ, మంచినీరు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా మెడికల్ ఇంచార్జ్ కె. ఆది నాగేశ్వరావు, పాండురంగారావు, ఎస్. చంద్రశేఖర్ (కన్వీనర్), ఎం. గణేష్, బి. శ్రీను, ఎం. అప్పలనాయుడు, బి. సత్యరామ్, కె. అరుణ్ కుమారి, కొలగాని నూకరత్నం, సత్యవతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.అలాగే పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు సేవా కార్యక్రమంలో పాల్గొని సేవా భావాన్ని చాటారు. ప్రజలకు తాగునీరు, మజ్జిగ అందిస్తూ మానవతా సేవలో ముందుండటం అభినందనీయం.

13skl13:13skl13.qxd 12-04-2026 22:08 Page 1



# శ్రీకాకుళం వార్త

## ఘనంగా చింతామణి అమ్మవారి ఉత్సవం



కవిటి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త: మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ చింతామణి అమ్మవారి ఉత్సవం ఆదివారం ఘనంగా అం గరంగ వైభవంగా జరిగింది. మండలం బెలగాం గ్రామానికి చెందిన ధనుంజ య సూర్యకళ దంపతులు అలానే పి.సంతోష్ లావణ్య దంపతుల ఆధ్వర్యంలో జరిగిన శ్రీ చింతామణి అమ్మవారి ఉత్సవం కవిటి పురవీధుల్లో మేళ తాళాలతో భాజా భజంత్రీ, బాణసంచాలతో ఊరేగింపు నిర్వహించి అనంతరం శ్రీ చింతామణి అమ్మవారి దేవాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా వందలాదిమంది భక్తులతో పాటు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్‌తో పాటు ఏఎంసీ చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, రైల్వే మెంబర్ రంగా రౌళో, మాజీ జెడ్పిటిసి బెందాళం రమేష్, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, తెప్పల మోహన్‌రావులతోపాటు పలువురు భక్తులు, టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



సంతబొమ్మాళి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త: సంతబొమ్మా ళిలో వెలసిన శ్రీ సూర్య నారాయ ణ స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజ లు నిర్వహించారు. గ్రామ పురోహితులు ఆలయ పూజారి సుసరాపు శ్రీకాంత్ శర్మ (గున్ను బాబు) ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలు, సూర్య హోమం జరిపించారు. ఆలయం ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్ర మం అనంతరం నిత్యపూజలు జరుగుతున్నప్పటికి మొట్టమొదటి ఈ ఆదివారం సూర్యహోమం, నమస్కారంలు దినేష్ శర్మతో జరిపించారు. ఈ ఆలయంలో ఇప్పటి నుంచి ప్రతి ఆదివారం ఉదయం 9 గంటలకు ఈ ప్రత్యేక పూజలు, సూర్య నమస్కారాలు, హోమం కార్యక్రమం నిర్వహిస్తామని కమిటీ ప్రతినిధులు పప్పు రాజు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని ఆరోగ్య ప్రదాత అయిన స్వామివారి ఆశీస్సులు పొందాలన్నారు. భక్తులకు కమిటీ సభ్యులు ప్రసాదం అందజేశారు.

## సీతంపేట స్కిల్ కాలేజీలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

సీతంపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : స్థానిక స్కిల్ కాలేజ్‌లో ఉచిత కంప్యూటర్, ఇంగ్లీష్ శిక్షణ ప్లేస్మెంట్ కోసం నిరుద్యోగ యువతీ యువకుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు యూత్ శిక్షణా కేంద్రం మేనేజర్ వెంకటరమణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ 4 నెలలు పాటు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తయిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకోవలసిన అభ్యర్థులు ఇంటర్ డిగ్రీ ఆపై చదివిన విద్యార్థులందరూ అర్హులే అన్నారు. ఆసక్తి కలిగిన యువతి యువకులు వాళ్ళ యొక్క విద్యార్హత సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, 4 పాస్ ఫోటోలు తీసుకొని సీతంపేట వైటిసికి హాజరు కావాలన్నారు. తదుపరి వివరాలకు 6303464426, 9182488958 సంప్రదించాలన్నారు.

## నియోజకవర్గంలో ప్రధానమంత్రి సూర్యఘర్ పథకానికి శ్రీకారం



పాతపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త : నియోజక వర్గంలో విద్యుత్ పొదుపు, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా 'ప్రధానమంత్రి (ఎస్సి/ఎస్టి) సూర్య ఘర్' పథకాన్ని అమలు చేయనున్నట్లు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వెల్లడిం చారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టెక్కలి డివిజన్ విద్యుత్‌శాఖ అధికా రులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టెక్కలి డివి జన్ పరిధికి మొత్తం 6,600 ఉచిత సోలార్ టాప్‌లు మంజూరు కాగా, అందులో సిం హభాగం అంటే 3,500 సోలార్ టాప్‌లను ఒక్క పాతపట్నం నియో జకవర్గానికే కేటాయించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారుల గృహాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని, ఇది సామాన్యులకు ఆర్థికంగా ఎంతో ఊరటనిస్తుందని ఆయన పేర్కొన్నారు. టెక్కలి డివిజన్ విద్యుత్ శాఖ ఈఈ నరసింహా కుమార్, పాతపట్నం ఏడీఈ జి.ప్రసాదరావు, ఇతర అధికారులతో కలిసి పథకం అమలు తీరుపై ఎమ్మెల్యే చర్చిం చారు. విద్యుత్ ఆదా చేయడమే కాకుండా దీని ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని ఎమ్మెల్యే వివ రించారు. పాతపట్నం నియోజకవర్గ స్థాయిలో ఈ పథకాన్ని అతి త్వరలోనే అధికారికంగా ప్రారంబి.స్తా మని, అర్హులైన ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా ప్రగతి హైస్కూల్ వార్షికోత్సవం




వీరఘట్టం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త: మండల కేంద్రం వీరఘట్టంలోని ప్రగతి హైస్కూల్ వార్షికో త్సవాన్ని ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్ విద్యార్థులు, పాఠశాల చిన్నారులచే పలు సాంస్కృతిక కార్యక్ర మాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. సరికొత్త సినిమా పాటలతో పాటు, జానపద నృత్యాలు, భక్తి భావాలను కలిగించే పలు దేవుని విన్యాసాలను ప్రదర్శించారు. ఇవి పలువురిని ఎంతగానో ఆకట్టుకునే విధంగా విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చి పలువురి ప్రశంసలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ 35 సంవత్సరాల కాలంలో ప్రగతి హైస్కూల్ ద్వారా ఎంతోమంది డాక్టర్లు, ఇంజనీర్లుతో పాటు పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో కొలువుదీరి 'ప్రగతి' కే వన్నెతెచ్చారని వారు కొనియాడారు. పోటీ తత్వానికి అనుగుణంగా విద్యార్థులను తయారు చేసి, ఈ ప్రాంతానికే వన్నె తెచ్చే విధంగా ప్రగతి హైస్కూల్ ముందంజలో ఉండడం ఎంతైనా హర్షనీయమని వారన్నారు. భవిష్యత్తులో ఈ పాఠశాల ఈ ప్రాంతానికి వన్నె తెచ్చే విధంగా ముందుకు సాగాలని, ఇందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం కూడా ఎంతో అవసరమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి శంభాన హేమలత, వైకాపా నేత పిన్నింటి శ్రీనివాసరావు, పాఠశాల విద్యానేత శంభాన శ్రీనివాసరావు, డైరెక్టర్ ఉదయాన దుర్గారావు, అన్నాజీరావు మాస్టారు, పసుపురెడ్డి శ్రీనివాసరావుతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## భగీరథపురంలో నమస్తే ఎచ్చెర్ల కార్యక్రమం




శ్రీకాకుళం/ఎచ్చెర్ల,ఏప్రిల్12: ఎచ్చెర్ల మండలం భగీరథపురంలో శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వర రావు ఆదివారం నమస్తే ఎచ్చెర్ల కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా 29 లక్షల విలువైన పలు సీసీ రోడ్లులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామా భివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుతామన్నారు. అధికారుల సమక్షంలో పలు సమస్యలపై నేరుగా ప్రజల నుండి పిర్యాదులు స్వీకరిం చి పరిష్కారం కోసం ఆదేశాలు జారీచేసారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్

శ్రీకాకుళం, ఏప్రిల్ 12: నేడు (సోమవారం )ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించ బడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అర్జీదారులు వారి అర్జీలు నేరుగా పై కార్యక్రమములో (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. రెవెన్యూ క్లినిక్ లో (రెవెన్యూ సమస్యలపై) అర్జీలు స్వీకరించబడతాయన్నారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు,పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అడపా శ్రీనును తక్షణమే అరెస్టు చేయాలి



రాజాం, ఏప్రిల్ 12, ప్రభాత వార్త : రాజాం పాఠశాలలో పనిచేస్తున్న మహిళా కార్మికురాలిపై దాడి చేసి గాయపరచిన అడపా శ్రీనును పోలీసులు అరెస్టు చేయాలని వైయస్సార్సీపి మహిళా కార్యదర్శి కొయ్యాన శ్రీవాణి డిమాండ్ చేశారు. గాయపడ్డ స్వీపర్ నిర్మల స్వగృహానికి వెళ్లిన ఆమె బాధితురాలిని పరామర్శించారు. బాధితురాలకు వైయస్సార్సీపి అండగా ఉంటుందని బరోసా కల్పించారు. నిర్మల త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మహిళా సంఘం నేతలతో కలిసి బాధితురాలకు ఆమె ధైర్యం చెప్పారు. బాలికల పాఠశాల ఆవరణలో మహిళ ఉద్యోగిపై దాడి చేసిన అడపా శ్రీను గుండాలా ప్రవర్తించడాన్ని ఆమె ఖండించారు. మహిళల ప్రాణాలతో, మానాలతో చెలగాటమాడుతున్న మృగాలకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అని అన్నారు. కూటమి సర్కార్ పాలనలో గత రెండేళ్లలో విజయనగరం జిల్లాలో 475 మహిళలపై అత్యాచార కేసులు నమోదయ్యాయని శ్రీవాణి ఆవేదన వ్యక్తం చేశారు. ఐపీసీ సెక్షన్ 354 ప్రకారం నిందితుడికి ఐదేళ్లు శిక్ష పడేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అనంతరం మహిళా సంఘ నేతలతో కలిసి మహిళలకు రక్షణ కల్పించాలని, స్వీపర్ నిర్మలకు న్యాయం జరగాలని నినాదాలు చేశారు. నిర్మలకు న్యాయం జరగకపోతే భవిష్యత్తులో పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## రేపు అంబేడ్కర్ 135వ జయంత్యుత్సవం



ఆమదాలవలస, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త): ఆముదాలవలస పట్టణంలో ఉన్న డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ బోనెల అప్పారావు ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ హాజరై పట్టణంలో ఉన్న రెండు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు హాజరై ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని అప్పారావు ఓ ప్రకటనలో తెలిపారు.

## 'పాతపట్నంలో పలు సమస్యలు పరిష్కరించండి'



పాతపట్నం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : పాతపట్నం మండల కేంద్రంలోని దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించా లని కోరుతూ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును స్థానిక తెలుగుదేశం నాయకులు వినతి పత్రం అందజేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్' కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని పలు ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 2018లో ఎన్టీఆర్ వికాస్ కేంద్రం పథకం కింద రూ.2.10 కోట్లతో నిర్మించిన మినీ స్టేడియం ప్రస్తుతం నిర్వహణ లేక శిథిలావస్థకు చేరిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పాడైపోయిన షటిల్ కోర్టు, జిమ్ పరికరాలకు తక్షణమే మరమ్మతులు చేపట్టి, స్టేడియం పర్యవేక్షణకు శాశ్వత సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. పాతపట్నం ప్రాంతం నుండి విజయవాడ, హైదరాబాద్ వంటి నగరాలకు ఉపాధి కోసం వెళ్లే కూలీలు, విద్యార్థుల సంఖ్య అధికంగా ఉందని, ఇందుకుగాను ప్రస్తుతం విశాఖపట్నం వరకు నడుస్తున్న రైలు సర్వీసులను పొడిగించాలని కోరారు. దీనివల్ల వెనుకబడిన ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చుతో సురక్షిత ప్రయాణం అందుబాటులోకి వస్తుందని మంత్రికి వివరించారు. అలాగే పాతపట్నంలోని మహేంద్రతనయ నదిపై ఉన్న కాజ్వే ఎత్తు తక్కువగా ఉండటం వల్ల వర్షాకాలంలో కె గోపాలపురం, హెచ్ గోపాలపురం గ్రామస్థులు, నదికి ఆవలి వైపు పొలాలు ఉన్న రైతులు నది దాటలేక తీవ్రఇబ్బందులు పడుతున్నారని, ప్రాణాలకు తెగించి రైల్వే బ్రిడ్జిపై ప్రయా ణిస్తున్నారని, రైతుల పంట రవాణా మరియు అత్యవసర వైద్య సేవల దృష్ట్యా అక్కడ ఎత్తైన వంతెనను నిర్మించాలని విన్నవించారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ డైరెక్టర్ శాసనసరి మధుబాబు, నీలమణి దుర్గా ఆలయ కమిటీ చైర్మన్ అక్కంద్ర సన్యాసిరావు, డోల కుమార్, జగదీష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్య కర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

## సంగీత శిఖరం ఆశాభోస్లేకు ఘన నివాళి




పాతపట్నం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : ప్రపంచ ప్రఖ్యాత గాయని, భారతదేశ ఖ్యాతి ఆశాభోస్లే మరణం సంగీత ప్రపంచానికి, భారతదేశానికి తీరని లోటని పాతపట్నం స్వర్గీయ డివి సుబ్బారావు కళాకారుల సంక్షేమ సంఘం పేర్కొంది. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సంఘం ప్రతినిధులు శ్రద్ధాంజలి ఘటించారు. దశాబ్దాల కాలం పాటు తన గాత్రంతో కోట్లాది మందిని అలరించిన ఆశాభోస్లే మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, భారతీయ సినీ సంగీత ప్రపంచంలో మెలోడీ క్వీన్‌గా పేరు గాంచిన ఆశాభోస్లే ప్రయాణం ఒక అద్భుతమని వారు పేర్కొన్నారు. సంఘం అధ్యక్షులు అరటికట్ల హరిబాబు, వ్యవస్థాపక అధ్యక్షులు మెట్ట ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఆర్ కృష్ణస్వామి, ప్రధాన కార్యదర్శి పెద్దింటి మోహన్ దాస్, కార్యనిర్వాహక అధ్యక్షులు బి.శ్యామారావు, కోశాధికారి దుర్గాప్రసాద్ మహాపాత్ర, తదితరులు పాల్గొన్నారు. భోస్లే భారతీయ సంగీతానికి చేసిన సేవలు చిరస్మరణీయమని వారు కొనియాడారు.

## ఐక్యంగా పనిచేసి పార్టీ ప్రతిష్టతను ముందుకు తీసుకెళ్లాలి



శ్రీకాకుళం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : పలాస నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త వెంకన్న చౌదరి వజ్రపుకొత్తూరు మండలం పెద్దబొడ్డపాడు, కొండవూరు, హుకుంపేట, మంచినీళ్ల పేటలో పర్యటించి కార్యకర్తల సంక్షేమానికి పార్టీ బలోపేతానికి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు,కార్యకర్తలతో గ్రామాలలో జరిగిన అభివృద్ధి సంక్షేమం మరియు జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో అందరూ ఐక్యమత్యంగా పనిచేసి పార్టీ ప్రతిష్టకు ప్రణాళికలు వేసి ముందుకు వెళ్లాలని చెప్పారు. ఆయా మత్స్యకార పంచాయతీల సందర్శించి మత్స్యకారులు సమస్యలు వింటూ గ్రామాల్లో మిగిలిన అభివృద్ధి కార్యక్రమాల కోసం చర్చించారు. అలాగే ఆయా గ్రామాలలో అభివృద్ధి గూర్చి హామీ ఇచ్చారు. ఆయన దగ్గరకు వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు, అధ్యక్ష కార్యదర్శులు, యూనిట్ మరియు బూత్ కన్వీనర్లు ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాట్ల దాసు ఇంట వివాహ వేడుక



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : స్థానిక స్వర్ణభారతి విద్యా సంస్థలు చైర్మన్ చాట్ల తులసీదాసు రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ చాట్ల సుజాత దంపతులు కుమార్తె చాట్ల వాసవి(టీనా),హరీష్‌ల వివాహం వైభవంగా జరిగింది. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాళం అశోక్, మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్, సీదిరి అప్పలరాజు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్సీ నర్తు రామారావు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియ విజయ, ఎంపిపి బోర పుష్ప, జడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, మాజీ ఏఎంసి చైర్మన్ మస్టీల మంజు, దువ్వాడ వాణి, నిమ్మన దాసు, సాడి శ్యాంప్ర సాద్ రెడ్డి, నర్తు నరేంద్ర యాదవ్, బర్ల నాగు, ఇప్పిలి కృష్ణారావు, చింతాడ రవికుమార్, మామిడి శ్రీకాంత్, కడియాల ప్రకాష్, పైల దేవదాస్ రెడ్డి, తదితరులు నూతన దంపతులను ఆశీర్వదించారు.

## పల్లెల అభివృద్ధే మా లక్ష్యం : రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం,ఏప్రిల్ 12 ప్రభాత వార్త : పల్లెల అభివృద్ధికి కూటమి సర్కారు కట్టుబడి ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆదివారం శ్రీకాకుళం రూరల్ మండలం, రాగోలు పం చాయతీ, రాయపాడు పంచాయతీ పరిధిలో 46 లక్షల రూపాయల ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, కూటమి శ్రేణులతో కలసి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. పల్లెలకు అన్ని వైపులా ఇతర ప్రాంతాలను కలుపుతూ రోడ్లను నిర్మించడం వల్ల వేగంగా అభివృద్ధి చెందుతాయని రామ్మోహన్ నాయుడు అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సీర రమణయ్య, చిట్టి మోహన్, గేదెల శ్యామలరావు, బలగ చెంగలరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ బెట్టింగుపై నిఘా : ఎస్ఐ గోపాలరావు



సంతకవిటి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : సంతకవిటి మండల కేంద్రంలో ఐపీఎల్ సీజన్ సమయంలో బెట్టింగ్‌లను అరికట్టేందుకు పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఎస్సై ఆర్.గోపాలరావు ఆదివారం స్థానిక యువకుల మొబైల్ ఫోన్‌లో బెట్టింగ్ యాప్ ఉన్నాయేమో అన్న దానిపై సమాచారం సేకరించారు. బెట్టింగ్ అనేది ఒక వ్యసనం అని దీని వల్ల అప్పుల పాలై కుటుంబ కలహాలు ఆత్మహత్యలకు దారి తీసే ప్రమాదం ఉందని తెలిపారు. బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తూకాలు, కొలతలు మాయ

### వినియోగదారుడి జేబుకి చిల్లు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 12 (ప్రభాతవార్త) : నిత్యావసర సరుకులతో పాటు కూర గాయలు, పండ్లు, బియ్యం ధరలు చుక్కలు చూస్తున్నాయి. మూడుపూటలా అన్నం తినడం కూడా తలకు మించిన భారంగా మారింది. దీనికి తోడు వినియోగదారునికి విక్రయించే ప్రతి వస్తువులో వ్యాపారులు సక్రమంగా తూకాలు, కొలతలు వేయకపో వడంతో సామాన్యుడి జీవనం ఆగమ్య గోచరంగా మారింది. బియ్యం, కూరగాయ లు, మాంసం, చేపలు, తదితర సరుకులు కొనుగోలు చేసే సమయంలో కిలోకు వంద నుంచి రెండు వందల గ్రాముల వరకు తూకం తగ్గుతోందని వినియోగదారులు వాపోతున్నారు. అసలే ధరలతో సతమతమవుతంటే తక్కువ తూకాలతో తీవ్రంగా నష్టపోతున్నామని దీంతో వస్తువులను కొనుగోలు చేసుకోవడానికి షాపులకు వెళ్ళి జేబులు ఖాళీ చేసుకోవాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. పట్టించుకోవాల్సిన తూనికలు కొలతల శాఖ అధికారులు ఉన్నారో లేరో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. సంబంధిత శాఖాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో వ్యాపారులు తమ ఇష్టానుసారం సరుకులు తూకాలు వేసి అమ్ముకుంటున్నారు.

**బియ్యం బస్తాల్లో తక్కువ :**

కోటబొమ్మాళి మండలం రాష్ట్రంలోనే బియ్యం వ్యాపారానికి ప్రసిద్ధి, ఈ మండలంలో ఉన్న రైస్ మిల్లుల్లో రాష్ట్రంలో మరి ఎక్కడలేవు. అయితే బియ్యం వ్యాపారులు 25 కిలోల బస్తా అని విక్రయించే బస్తాల్లో బియ్యం తక్కువగా ఉంటున్నాయి. 25 కిలోలకు బదులు సుమారు 24 కిలోల మాత్రమే ఉంటున్నాయి. వినియోగదారుని దగ్గర మాత్రం 25 కిలోలకు డబ్బులు తీసుకుంటున్నరని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే రేషన్ డీలర్లు విషయం అయితే చెప్పనక్కరలేదు. ఐదు కిలోలకే కిలో తక్కువ ఉంటుంది. వీరికి సంబంధిత అధికారులు అండగా ఉండటంతో అడిగేవారే కరువయ్యారు.

**మాంసాహారమూ ప్రియమే :**

వ్యాపారులు విక్రయించే మాంసం, కూరగాయలు, చేపలు తూకంలో కిలో అని చెప్పి విక్రయించే దానిలో 850 నుంచి 900 గ్రాములు మాత్రమే ఉంటున్నాయి. అంటే కిలోకి వంద నుంచి నూటయైభై గ్రాములు తగ్గుతున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. ఇలా ఒక్కటేంటి వినియోగదారుడు కొనుగోలు చేసే ప్రతి వస్తువులో తూకం తక్కువగానే ఇస్తున్నారు. కిలో కూరగాయలు కొనుగోలు చేస్తే వినియోగదారునికి వచ్చేది 850 గ్రాములు మాత్రమే, జామ, ద్రాక్ష తదితర పండ్ల విక్రయంలో కూడా కిలోకి వంద గ్రాములు తక్కువగానే తూగుతున్నాయి. నిత్యం కొనుగోలు చేస్తున్న నిత్యావసరాల ధరలకు తోడు వ్యాపారులు తూకంలో దగా చేయడంపై ప్రజలు ఆవేదన చెందుతున్నారు. తూనికల కొలతల అధికారులు స్పందించి తూకాల్లో మోసం జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఆరో తరగతి ప్రవేశ పరీక్ష



పాతపట్నం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త: స్థానిక మోడల్ స్కూల్ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాం తంగా ముగిసిందని పాఠ శాల ప్రిన్సిపాల్ కెవి రత్న కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష కోసం మొత్తం 226 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 199 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 27 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నిబంధనలు పాటిస్తూ పరీక్షను అత్యంత పారదర్శకంగా నిర్వహించినట్లు తెలియజేశారు.

## గ్యాస్ పంపిణీ ఆలస్యం... వినియోగదారుల ఇక్కట్లు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :మండలంలోని బోరుభద్ర ప్రాంతానికి హెచ్.పి.గ్యాస్ పంపిణీ కాక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బోరుభద్ర ప్రాంతానికి నరసన్నపేటకు చెందిన సాయి స్వర్ణ హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ నుండి గ్యాస్ సరఫరా అవుతుంది. ఈ ప్రాంతంలో ఈ ఏజెన్సీ ద్వారా సుమారు వెయ్యి గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. అయితే గత ఇరవై రోజులుగా ఈ ప్రాంతానికి సంబంధించిన ఏజెన్సీ ద్వారా గ్యాస్ సరఫరా కాకపోవడంతో గ్యాస్ లేక వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆన్‌లైన్‌లో వినియోగదారులకు ఓటిపిలు వచ్చినా ఇరవై రోజులైనా ఇప్పటికీ గ్యాస్ సరఫరా కావడం లేదు. సంబంధిత ఏజెన్సీకి ఫోన్ల ద్వారా సంప్రదిస్తున్నా స్పందిండం లేదని జిల్లా అధికారులు స్పందించి బోరుభద్రకు నరసన్నపేట సాయిస్వర్ణ సంస్థ ద్వారా గ్యాస్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## రవీంద్రభారతి స్కూల్‌లో కిడ్స్ కాన్వొకేషన్



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త: స్థానిక రవీంద్ర భారతి స్కూల్‌లో కిడ్స్ కాన్వొకేషన్ ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ శిల్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలు చేసారు. కాన్వొకేషన్‌లో గ్రాడ్యుయే షన్ పొందిన విద్యార్థినీ విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. జి.కె.నాయుడు, ఇన్‌చార్జ్ వెంకటేష్, సి.జి.ఎమ్. రమ్య పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో ఆనందించారు.

## ఘనంగా కాళీమాత ఆలయ ప్రతిష్ట



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త: నీలా పుపుట్టుగలో కాళీమాత ఆలయ ప్రతిష్ట మహోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సిద్ధాంతు లు గురువు నీలగిరి వాసుదేవు శిష్యులు రామ క్రిష్ణ సిద్ధాంతి, ఎస్‌పి శ్యామ్ సుందర్, నారాయ ణ పాడి సిద్ధాంతులు ఆధ్వర్యంలో మహా యజ్ఞం, హరే రామ హరే కృష్ణ సహిత నగర సంకీర్తన, నారాయణ సేవ మూడు రోజులు నిర్విరామంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు పెద్దలు ఆత్మీయులు అభిమానులు, కాళీమాత భక్తులు నీలాపుపుట్టుగ గ్రామ ప్రజలు, పెద్దలు, యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు



ఆమదాలవలస, ఏప్రిల్ 12 (ప్రభాత వార్త): వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు జనహిత సేవ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని లక్ష్మీ నారాయణ స్వామివారి ఆలయం సమీపంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని పురపాలక సంఘం మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేం దుకై జనహిత సేవా సంఘం సభ్యులు చలివేంద్రం ఏర్పాటు చేసి మంచినీటితో పాటు మజ్జిగ పంపిణీకి ముందుకు రావడం అభినందనీయ మన్నారు. సేవ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సమాజ హితం చేకూరుతుందన్నారు. లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయం సమీపంలో మెయిన్‌రోడ్డులో చలివేంద్రం ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ చలివేంద్రాన్ని 50 రోజులపాటు కొనసాగుతుందన్నారు. సంఘ అధ్యక్షులు పోలాకి శారదమ్మ, సభ్యులు చక్రవర్తి, సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

13vzm15:13vzm15.qxd 12-04-2026 22:50 Page 1



## భూమి మాదే అయినప్పటికీ దౌర్జన్యం చేస్తున్నారు

### పైలపేట గ్రామ రైతుల ఆవేదన



చీపురుపల్లి ఏప్రిల్ 12 ప్రభాత వార్త : 100 ఏళ్ల కాలం నుండి తాతలతండ్రులు దగ్గర నుండి తమ పేరుతో రికార్డులు పాసుబుక్కులు వన్ బీ లు ఉండి మా సాగులో మా అనుభవంలో ఉన్న భూమి తనదంటూ గ్రామానికి చెందిన గౌడ అప్పలనాయుడు అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులకు తమ పైన దౌర్జన్యానికి పాల్పడుతున్నాడంటూ రాయవలస పంచాయతీ పరిధిలోని పైల పేట గ్రామానికి చెందిన గవిడి రాము నాయుడు, గవిడి మణికంఠ లు ఆదివారం నాడు విలేకరుల వద్ద వాపోయారు. రావివలస రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 17329 లో సుమారు 15 సెంట్లు స్థలం తమ పేరుతో ఉందని, ఆ స్థలంలో తాతల కాలం నుండి షెడ్లు వేసుకుని, టేకు మొక్కలు పెంచుకొని, ఆవులను పెంచుకుంటున్నామని రైతులు వివరించారు. అదే స్థలంలో చెడ్డలు నిర్మాణం చేసే సమయంలో గవిడ అప్పలనాయుడు తన ట్రాక్టర్లతోనే మట్టిని తోలారని గుర్తు చేశారు. అదే సమయంలో తమ భూమి పైన అప్పలనాయుడు కన్ను పడి దౌర్జన్యానికి పాల్పడ్డాడని వారు వివరించారు. ఈ సంఘటనపై స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా గ్రామంలో తాసిల్దార్ స్థాయి అధికారి పరిశీలన జరిపి గ్రామస్తులు సమక్షంలో విచారణ చేసి తమకే పూర్తి హక్కులు ఉన్నట్లు తాసిల్దార్ వివరించారని రైతులు తెలిపారు. పోలీస్ అధికారులు కూడా పర్యవేక్షణ జరిపారన్నారు. ఇటీవల తన స్థలంలో కొత్త ఇంటిని నిర్మాణం చేసుకోవడానికి పనులు ప్రారంభిస్తునుగా గవిడి అప్పలనాయుడు, వారి కుటుంబ సభ్యులు పనులు జరపకుండా అడ్డగోలుగా ట్రాక్టర్ నిలిపి తమపై దాడుకి పాల్పడ్డారని రైతులు వివరించారు. ఇళ్ల వద్ద మగవాళ్ళు లేని సమయంలో ఆడవాళ్ళ పైన అనుచితముగా ప్రవర్తిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ విషయమై చీపురుపల్లి పోలీసులు కూడా ఫిర్యాదు చేశామని రైతులు తెలిపారు... వివరణ.. ఈ సంఘటనకు సంబంధించి తాసిల్దార్ డీ ధర్మరాజును వివరణ కోరగా గ్రామంలో స్థలాన్ని పరిశీలించి రికార్డులు పరిశీలించగా ఏళ్ల తరబడి కు చెందిన గవిడి రాము నాయుడు, గవిడి లక్ష్మి, మణికంఠలే హక్కుదారులుగా ఉన్నారని, భూమి కోసం వివాదం పడుతున్న అప్పలనాయుడుకు సదరు స్థలము పైన ఎటువంటి హక్కులు లేవని తాసిల్దార్ వివరించారు.

## వంగపల్లిపేటలో ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



చీపురుపల్లి, ఏప్రిల్12, ప్రభాతవార్త : చీపురుపల్లి పట్టణం వంగపల్లి పేటలో శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి తల్లి ఆలయానికి శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, కే త్రిమూర్తుల రాజు, గ్రామ పెద్దలు వెంపటాపు నీలకంఠం పాల్గొని ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. వారితో పాటు వైస్సార్ పార్టీ నాయకులు గవిడిసురేష్,కంచుపల్లి అశోక్, వేంపడాపు నీలకంఠం, మీసాల పోలీస్ నాయుడు, బోడసింగి సత్యం,జమ్ము వెంకటరమణ,కృష్ణ,జమ్ము ఆది,మహాదేవ కుర్మ కిరణ్,రెడ్డి శ్రీను, స్థానిక నాయకులు. కోవెల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాళ్లకు ఘన సన్మానం



బొబ్బిలి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త : ర్యాంకర్ల పాలిట కల్పవృక్షంగా పేరుగాంచిన చైనా (గోశాల, కానూరు) క్యాంపస్ ప్రిన్సిపాల్ రామరావు, ఐపిఎల్ ప్రిన్సిపాల్ నాగభూషణంను విద్యర్థుల తల్లిదం డ్రులు తరుపున ఘనంగా అభినందించారు. పుష్కర కాలంగా వీరి అద్యాపక బృందం టీమ్ కలిసికట్టుగా సాదించిన విజయాలు అన్నీ ఇన్ని కావు. ఇంత కటినతరమైన పోటీతత్వంలో కూడా సునాయసంగా ఇంతటి అద్భుత ర్యాంకలు సాదించడం నేటి కాంపిటేటివ్ తరంలో ఇది అత్యంత కటినమైనదని . అలాంటింది అంత సునాయసంగా మెయిన్స్‌లో మూడు వందలకు మూడు వందలు మార్కులు సాదిం చడం వారి విజయం వెనుక విద్యార్ధుల కఠోర శ్రమేనని హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కమీషన్ విభాగపు రాష్ట్ర జనరల్ సెక్రీటరీ జగదీశ్వరరావు విద్యర్థుల తల్లిదండ్రుల తరుపున వారి ఇరువరును అభినం దంచడం ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేయడం నిజంగా అనందదాయకమని వారు తెలియజేసారు.

## కిడ్నీవ్యాధిగ్రస్థుడుకి అమ్మ సేవా సొసైటీ వితరణ



నెల్లిమర్ల, ఏప్రిల్ 12, ప్రభాత వార్త : నగర పంచాయతీ పరిధి లోని జరజాపుపేట గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధితో బాధపడు తున్న సుంకర శ్రీను పట్ల విజయ నగరానికి చెందిన అమ్మ సేవా సొసైటీ ప్రతినిధులు పెద్దమనసు చాటారు. ఆయన వైద్య చికిత్సల నిమిత్తం సొసైటీ ప్రతినిధులు 10 వేల రూపాయలను ఆదివారం వితరణగా అందజేశారు. బీరువాలు తయారీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న శ్రీనుకు రెండు కిడ్నీలు పాడవడంతో ప్రస్తుతం విశాఖపట్నం కె జి హెచ్ లో డయాలసిస్ చికిత్స తీసుకుంటున్నారు. వృద్ధులైన తల్లిదండ్రులు, భార్య, ముగ్గురు పిల్లలు శ్రీను పైన ఆధారపడి జీవిస్తున్నారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధి పురుషోత్తం మాస్టారు, గుర్ల, బొబ్బిలి ఎం. ఇ. ఓ లు సప్పా భానుప్రకాష్, చిప్పాడ రమేష్ కుమార్, ఉపాధ్యాయులు మద్దిల సన్యాసిరావు, సుంకర మోహనరావు, తాలాడ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలి



గరుగుబిల్లి, ఏప్రిల్ 12 ప్రభాత వార్త : తోటపల్లి జట్టు ట్రస్ట్ ప్రాం గణంలో భామిని ,గుమ్మ లక్ష్మీ పురం మండలాలకు చెందిన 105 మంది ప్రకృతి వ్యవసాయ కార్యకర్తల మూడు రోజులు శిక్షణ కార్యక్రమం లో భాగంగా మూడవ రోజు ముగింపు శిక్షణలో పాల్గొని మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే శిక్షణ లో నేర్చుకున్న ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన అన్ని విషయాలు సొంతంగా కార్యకర్తలు పాటిస్తూ తమకు సంబంధించిన రైతులుతో పండ్ల తోటలలో అంతర పంటలు, మిశ్రమ పంటలు, బహుళ పంటలు వేసుకోవడం వలన ఆరోగ్య కరమైన ఆహార ఉత్పత్తులు లభించడం, వాటిని వినియోగించుకోవడం వలన కుటుంబ ఆహార భద్రత సాధించడం జరుగుతుందని, మిగిలిన పరిమాణం మార్కెట్ చేసుకోవడం వలన ఆటు వినియోగదారులకు, ఇటు ఉత్పత్తిదారులకు ఉబయ ప్రయోజనాలు కలుగుతాయి అన్నారు. వాతావరణ మార్పులు , మార్కెట్ పరిస్థితులు ,తక్కువ కాలంలో పండే పంటలు, అదిక దిగుబడులు ఇచ్చే (వంగడాలు) విత్తనాలు రైతులు వేసుకునేలా కార్యకర్తలు అందుబాటులో ఉండాలని చూచించడం జరిగినది. రీజనల్ పరిధిలోని అన్ని జిల్లాల్లో పూరిస్థాయిలో రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించేలా కార్యకర్తలు అందుబాటులో ఉండేలా ప్రణాళిక వేయడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయ ప్రబందకులు..(డిపిఎం)..ఎం .శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ దేశీ విత్తనాలు, చిరుధాన్యాలు సాగు విస్తీర్ణం పెంచాలన్నారు.ఈ ఖరీఫ్ సీజన్లో ప్రతి రైతు తప్పనిసరిగా పీఎండిఎస్ నవధాన్యాలను ఒక ఎకరాకు 20 నుంచి 30కేజీల అన్ని రకాల విత్తనాల మిశ్రమం వేయడం వలన భూమి సారవంతం చెంది పంటలకు కావలసిన అన్నిరకాల సూక్ష్మ ,స్థూల పోషకాలు సమృద్ధిగా లభించడం వలన అధికదిగుబడులు సాధించడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. ఏ విధమైన రసాయనిక ఎరువులు,పురుగు మందులు వాడవలసిన అవసరం ఉండదన్నారు.

## బొబ్బిలి ప్రాంత ప్రజలకు అర్బన్ సిటీ ఉపయుక్తమైనది




బొబ్బిలి ఏప్రిల్ 12 ప్రభాతవార్త : బొబ్బిలి అర్బన్ సిటీ మన ప్రాంతానికి ఎంతో ఉపయోగమైనదని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు అన్నారు. సీతారాం పురం సమీపంలో అర్బన్ సిటీ ఎస్టేట్‌లో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ప్రీమియం విల్లాస్ నిర్మించబడ తాయని ఇల్లు అవసరమైన వ్యక్తులు ఇలాంటి విల్లాసు కొనుక్కోవడం ఆనందదాయకమని అన్నారు. శాస్త్రీయంగా ప్లాన్ వేసి ప్లాట్లు ఆధునిక ఇండ్లు ప్రత్యేక రిసార్ట్ ఆల్ ఇన్ వన్‌గా అందుబాటులో ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబీ నాయన. బుడ చైర్మన్ లక్ష్మి నాయుడు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ బాబు. అర్బన్ సిటీ ప్రతినిధి రమేష్ రాజ్. కెవిఆర్ ప్రతినిధి ఆర్కే అల్లాడ భాస్కరరావు బొత్స అబ్బులు. సీతారాంపురం సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి అనూహ్య స్పందన



గరివిడి, ఏప్రిల్ 12, ప్రభాత వార్త : విశాఖపట్నం విశ్వ భారత్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గరివిడి లో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. శిబిరం లో 158 మంది రోగులకి వైద్యపరీక్షలను విజయనగరం ఎన్ఆర్ఐ ఆసుపత్రి వైద్యులు నిర్వహించారు. శిబిరంలో రక్తపోటు, చక్కెర,ఈసీజీ ,రక్త పరీక్షలు నిర్వహించారు.రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.శిబిరంలో విశ్వ భారత్ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు బలివాడ రమేష్,ప్రతినిధులు కంబాల శివ, జి.హరి గంగాధర్ రావు, మేదరమెట్ల వెంకటేశ్వర రావు, వైకాపా నాయకులు మీసాల విశ్వేశ్వర రావు,బొత్స అనూష, వలిరెడ్డి లక్ష్మణ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, నాయకులు పైల బలరాం, ఎస్.సురేష్, గొట్టిముక్కల సత్తిరాజు ప్రభృతులు పాల్గొన్నారు. శిబిరానికి స్థానిక యువత సహకారాన్ని అందించారు.

## రామభద్రపురం పోలీస్‌స్టేషన్ తనిఖీ



రామభద్రపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : రామభద్రపురం పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ దామోదర్ సందర్శించిరి ముందుగా స్టేషన్ సిబ్బంది బాగోగులు అడిగి తెలుసుకున్నారు ఈయన మాట్లాడుతూ ఎవరైనా బెట్టింగ్ పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు అని హెచ్చరికలు జారీ చేసిరి ఇప్పటికి డ్రంక్ అబ్దుల్ డ్రైవ్ కేసు లో 200 మందికి జైలు పంపించమన్నారు ప్రతి చెకపోస్ట్‌లో గంజాయి పై గట్టి నిఘా వేసి ఉంచాం అన్నారు పర్యవేక్షణ అతిచులువుగా జరుగుతుంది అన్నారు. ట్రాఫిక్‌ను బాగా నియంత్రించాలి అని చెప్పారు గ్రామ స్థాయి లో తరచూ నేరలకు పాల్పడేటట్టు చేసిన వారి పై గట్టి నిఘా ఉంచాలి అన్నారు. వాహనం లను తనిఖీ చేసి ప్రభుత్వం నిబంధన ప్రకారం ధ్రువపత్రం లు తప్పనిసరిగా ఉండేటట్టు చూడాలి అన్నారు అజగ్రతగా దురుసుగా వాహనం నడిపేవారి పై, మైనర్ పిల్లలు వాహనం నడిపే వారి పై కఠిన చర్యలు తప్పవన్నారు. ముందుముందు అవంచానియా కార్యక్రమం జరగకుండా ఉండాలి అని సూచించిరి. జిల్లా ఎస్పీ దామోదర్‌తో సిఐ శ్రీనివాస్ రావు, ఎస్ఐ జ్ఞాన ప్రకాష్ రావు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మహిళ మృతి



కురుపాం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త : తీవ్ర వేడుముకి తట్టుకోలేక వడదెబ్బతో ఒక మహిళ మృతి చెందింది. ఆదివారం కురుపాం దూళికేశ్వర స్వామి ఆలయం సమీపంలో నివాసం ఉంటున్న మొండి కాంతమ్మ (68) అనే మహిళ వడదెబ్బతో మృతి చెందింది. పేద కుటుంబానికి చెందిన ఈమె భర్త కృష్ణ మోటార్ సైకిల్లు మెకానిక్ గా పనిచేస్తున్నాడు. జిసిసి వద్ద చిన్న ఇల్లు నిర్మించుకొని జీవం సాగిస్తున్నారు. ఈమె ఉదయం లేచి కాళీ ప్లాస్టిక్ బాటిల్స్ సేకరిస్తుంది అలాగే యధావిధిగా ఈరోజు కూడా అదే పని చేసుకుంటూ ఒక ఫంక్షన్ వద్ద ఉన్న బాటిల్స్ వేరుకొని ఇంటికి చేరింది. వడదెబ్బ తగలడంతో ఇంటివద్ద స్పృహ కోల్పోయింది.వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ మరణించినట్లు వైద్య అధికారులు తెలిపారు.

## ఎస్.బూర్జువలస పోలీస్ స్టేషన్ పరిశీలించిన ఎస్పీ

దత్తిరాజేరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త : పోలీస్ స్టేషన్లు తనిఖీలో భాగంగా మండల పరిధిలో గల ఎస్. బూర్జువలస పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదివారం సాయంత్రం ఆకస్మకంగా తనిఖీ చేశారు ముందుగా స్టేషన్ సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు స్టేషన్ చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు సిబ్బంది స్థానిక నివాసంలో ఉంటున్నారా లేదని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రధానంగా క్రికెట్ బెట్టింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ గంజాయి పై గట్టి నిఘావేసి ఉంచామన్నారు రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు గ్రామస్థాయిలో తరచు నేరాలకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు వాహనాలను తనిఖీ చేసి ప్రభుత్వ నిబంధన ప్రకారం హెల్మెట్ లేని వారికి ఆ జాగ్రత్తగా వాహనాలు నడిపిన వారిపై మైనర్ పిల్లలు వాహనం నడిపిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బొబ్బిలి సిఐ శ్రీనివాసరావు, ఎస్సైలు, ఏఎస్ఐ రమణ, సిబ్బంది పాల్గొన్నారు

## పారిశుధ్యం మెరుగుపై అధికారులు ప్రత్యేక దృష్టి



గరివిడి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త : పంచాయతీల్లో మెరుగైన పారిశుద్ధం కోసం అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రత్యేక అధికారులు గా బాధ్యతలు చేపట్టిన అధికారులు ప్రధానంగా పంచాయతీ ల్లో నెలకొన్న పారిశుద్ధం మెరుగుపరిచే చర్యలు కి ఉపక్రమించారు.పంచాయతీ ల్లో పారిశుద్ధం మెరుగ్గా ఉంటేనే ప్రజలు రోగాలు బారిన పడకుండా ఉండే అవకాశం ఉంటుందని భావించిన అధికారులు ఆ దిశగా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. కొండ పాలెం పంచాయతీ ప్రత్యేక అధికారి గా బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం పరిశుభ్ర పంచాయతీ కోసం అడుగులు వేస్తున్నారు. ఆ దిశగా చర్యలు చేపట్టారు. కొండ పాలెం పంచాయతీ పరిధి ఫేకర్ కాలనీ లో గత కొంతకాలంగా నెలకొన్న చెత్త నిర్మూలన పై దృష్టి పెట్టి చెత్తను తొలగించి ఆ కాలనీ వాసులకు మెరుగైన వాతావరణం కల్పించారు. అలాగే కొండ పాలెం, హడ్కో కాలనీ తదితర కాలనీల్లో గల కాలువలు పరిశుభ్ర పరిచి,చెత్తను తొలగింపుకి ప్రత్యేక చర్యలు చేపట్టారు. పంచాయతీ ల్లో నెలకొన్న చెత్త తొలగింపు,కాలువల్లో పేరుకు పోయిన మురికి తొలగింపు చర్యలు చేపట్టడం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25
వార్త

## భవన నిర్మాణ రంగ కార్మికుడికి గాయాలు

మక్కువ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త: మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి రోడ్డు విస్తరణ పనులలో భాగంగా ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ఓ దుకాణం తొలగించే ప్రక్రియలో మార్కొండ పుట్టి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు బి శ్రీనివాసరావు గాయపడ్డాడు. దుకాణ గోడలు తిరగవేసే ప్రక్రియలో గోడ పడి కాలు విరిగింది. గాయపడ్డ వ్యక్తిని వైద్యం నిమిత్తం పార్వతీపురం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

## ముగిసిన మోడల్ ప్రవేశ పరీక్ష

మెరకముడిదాం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త మండలంలో ఏపీ ఆదర్శ పాఠశాల లో జరిగిన ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ ప్రవేశ పరీక్షకు 227 మంది దరఖాస్తు చేసుకోగా 219 మంది హాజరయ్యారు. 8 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మండల విద్యాశాఖ అధికారి మాతా చంద్రశేఖర్ మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ పరీక్షలు పర్యవేక్షించారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష

వేపాడ ,ఏప్రిల్ 12 ,ప్రభాతవార్త: బక్కునాయుడుపేట, ఆదర్శ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ పరీక్షకు 115 మంది దరఖాస్తు చేసుకోగా,106 మంది విద్యార్థులు హాజరైనట్టు ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు. భోజన నిర్వాహకులు స్వచ్ఛందంగా వారి సొంత నిధులతో పరీక్షకు హాజరైన విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాలను, పాఠశాల పరిసరాలను, తరగతి గదుల ను, ప్రయోగశాలను సందర్శించి, పరీక్షల నిర్వహణ, మధ్యాహ్న భోజన ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు.

## బాధితుడికి అండగా నిలిచిన కలెక్టర్



పార్వతీపురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త: హోదాను మరిచి.. ప్రోటోకాల్‌ను వీడి.. తన కారులోనే క్షతగాత్రుడిని ఆసుపత్రికి చేర్చి మానవత్వానికి మచ్చుతునకుగా జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి నిలిచారు. ఆదివారం తన అధికారిక పర్యటనలు ముగించుకుని తిరిగి వస్తుండగా, సీతానగరం మండలం చినభోగిలి సమీపంలో జరిగిన ప్రమాదంలో గాయపడిన బాధితుడిని చూసి కలెక్టర్ తన కారుని ఆపి బాధితుడి వద్దకు వెళ్లి పరిస్థితిని గమనించారు. సమయం మించిపోతే ప్రాణం పోతుందన్న ఆవేదనతో ఏమాత్రం ఆలోచించకుండా, ఆ సామాన్యుడిని తన కారులోనే ఎక్కించుకొని ఆసుపత్రికి తరలించారు. అంతేకాకుండా దగ్గరుండి బాధితుడిని అడ్మిట్ చేసి వైద్య సిబ్బందితో మాట్లాడి బాధితుడికి అత్యవసర చికిత్స అదే విధంగా చూశారు. ఒక ఉన్నత అధికారి ఇలాంటి ఉదాత్తమైన పని చేస్తే, అది సమాజంలోని అందరికీ గొప్ప స్ఫూర్తినిస్తుంది. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ఆయన చూపిన ఈ చొరవ ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని సంఘటన చూసినవారు కలెక్టర్ ను కొనియాడారు. ప్రమాదానికి గురైన వ్యక్తి బొబ్బిలి మండలం, కృష్ణరాయపురం గ్రామానికి చెందిన అజర్ శ్రీనివాసరావుగా గుర్తించారు.

## విద్యార్థుల ఫోన్లు పరిశీలించిన వల్లంపూడి ఎస్ఐ



వేపాడ ,ఏప్రిల్ 12, ప్రభాతవార్త: జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వల్లం పూడి ఎస్ఐ ఎస్. సుదర్శన్ ఆదివారం విద్యార్థుల ఫోన్లను పరిశీలిం చారు. ఆన్లైన్ బెట్టింగ్‌ల వలన విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకుంటున్న తరుణంలో వారి ఫోన్లో బెట్టింగ్ యాప్‌లు ఉన్నాయా లేవా అన్న దానిపై పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు బెట్టింగులకు పాల్పడుతూ జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలు, ఫోక్సో కేసుల పై అవగాహన కల్పించారు.

## క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే చర్యలు తప్పవు



లక్కవరపు కోట, ఏప్రిల్ 12, ప్రభాత వార్త : యువత క్రికెట్ బెట్టింగ్ ల జోలికి పోవద్దు అని బెట్టింగ్ ల జోలికి పోతే కఠిన చర్యలు తప్పవు అని ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ అన్నారు అధివారం సంత పేట జంక్షన్ లో అయన యువత కి అవగాహన కల్పించారు బెట్టింగ్ అప్ లలో క్రికెట్ బెట్టింగ్ లు ఆడటం వలన ఆర్థికంగా నష్ట పోయి కొందరు ఆత్మ హత్యలు చేసుకోవడం అలాగే కొందరు ఈ బెట్టింగ్‌ల కోసం సంగవ్యతిరేక కార్యక్రమా లకు పాల్పడటం ద్వారా ఇతరులకు ఇబ్బంది కలిగిస్తూ లా అండ్ ఆరడర్ సమస్యలకి కారణం అవుతున్నారు అని కనుక క్రికెట్ బెట్టింగ్ ఆడితే కఠిన శిక్షణ ఉంటాయన్నాను. కార్యక్రమంలో ఏ ఎస్ ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి రంగానికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే కోళ్ల



కొత్తవలస, ఏప్రిల్ 12 ( ప్రభాతవార్త ): నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. ఆదివారం మండలంలోని ఉత్తరాపల్లి గ్రామానికి చెందిన, సింగంపల్లి ఎర్ని బాబుకు, వెలుగు దీళిదీతి ద్వారా మంజూరైన సుమారు 50 వేల రూపాయల విలువైన ఖిఎగ్ కార్ట్‌ఖి (న్ని ద్భ్మ్మ) ను ఆమె స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సామాన్యులు గౌరవప్రదంగా జీవించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. లబ్ధిదారులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలని ఆమె కోరారు.కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, ఇంచార్జి గొంప దుర్గా ఉమేష్, , ఉత్తరాపల్లి టీడీపీ నాయకులు సింగంపల్లి ప్రకాష్, నాయుడు కూటమి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

